www.prajasakti.com

ప్రజాశక్తి

బుధవారం 3 ఏప్రిల్ 2024 5 తూర్పుగోదావరి

3 నుంచి 6 వరకు సామాజిక పెన్షన్ల పంపిణీ

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

ఈ నెల 3వ తేదీ ఉదయం 11 గంటల నుంచి 6వ తేదీ వరకూ సామాజిక పెన్షన్ల పంపిణీ చేయడానికి చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. మంగళవారం బ్యాంకర్లతో కలెక్టర్ ఛాంబర్ నుంచి టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ, భారత ఎన్నికల సంఘం జారీ చేసిన ఆదేశాలకు అనుగుణంగా పెన్షన్ల పంపిణీ కోసం అవసరమైన చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. దివ్యాంగులు, తీవ్రమైన అనారోగ్యంతో ఉన్న వారు, యుద్ధవీరుల వృద్ధ వితంతువులు వంటి వారికి పెన్షన్లు ఇంటి వద్దకే అందజేయాల్సి ఉంటుందన్నారు. మిగిలిన వారికి సచివాలయాల్లో పింఛన్ల పంపిణీ చేయడానికి చర్యలు తీసుకోవాలని అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. జిల్లాలో 2,43,000 మంది పెన్షన్ల పంపిణీ కోసం తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.

కాంగ్రెస్ అభ్యర్థుల ఖరారు

- 19 అసెంబ్లీ , 2 ఎంపీ స్థానాలకు ప్రకటన
- పదేళ్ల విరామం తరువాత బరిలోకి కేంద్ర మాజీ మంత్రి పల్లంరాజు
- రాజమహేంద్రవరం ఎంపీ స్థానానికి గిడుకు రుద్రరాజు పోటీ

ఎం.ఎం.పల్లంరాజు కాకినాడ ఎంపీ అభ్యర్థి

గిడుగు రుద్రరాజు రాజమండ్రి ఎంపీ అభ్యర్థి

ప్రజాశక్తి- కాకినాడ ప్రతినిధి

రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పోటీ చేస్తున్న స్థానాలను పార్టీ అధిష్టానం మంగళవారం ప్రకటించింది. కాకినాడ పార్లమెంటు స్థానానికి కేంద్ర మాజీ మంత్రి ఎం.ఎం.పల్లం రాజు, రాజమహేంద్రవరం ఎంపీ అభ్యర్థిగా గిడుగు రుద్రరాజు పేర్లు ఖరారు అయ్యాయి. అలాగే కాకినాడ, తూర్పుగోదావరి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాల్లో పోటీ చేస్తున్న అసెంబ్లీ స్థానాల అభ్యర్థుల పేర్లను కూడా ప్రకటించారు. తుని నుంచి గాలెం శ్రీనివాసరావు, ప్రత్తిపాడు నుంచి ఎన్‌విఎస్.సత్యనారాయణ, పిఠాపురం నుంచి మాదేపల్లి సత్యానందరావు, కాకినాడ రూరల్ స్థానం నుంచి పిల్లి సత్యలక్ష్మి, పెద్దాపురం తుమ్మల దొరబాబు, అనపర్తి డాక్టర్ యల్ల శ్రీనివాసరావు, కాకినాడ సిటీ చెక్క నూకరాజు, రామచంద్రాపురం కోట శ్రీనివాసరావు, ముమ్మిడివరం పాలెపు ధర్మారావు, అమలాపురం(ఎస్‌సి) అయితాబత్తుల సుభాషిణి, రాజోలు(ఎస్‌సి) సరళ ప్రసన్నకుమార్, కొత్తపేట నుంచి రౌతు ఈశ్వరరావు, మండపేట నుంచి కామన ప్రభాకర్‌రావు, రాజానగరం నుంచి ఎం.వెంకట శ్రీనివాస్, రాజమహేంద్రవరం సిటీ నుంచి బోడా లక్ష్మీవెంకటప్రసన్న, రాజమహేంద్రవరం రూరల్ స్థానం నుంచి బాలేపల్లి మురళీధర్, జగ్గంపేట నుంచి మారోతు వి.వి.గణేశ్వరరావు, కొవ్వూరు(ఎస్‌సి) అరిగెల అరుణకుమారి, నిడదవోలు నుంచి పెద్దిరెడ్డి సుబ్బారావు పేర్లను ప్రకటించారు.

మళ్లీ ఎన్నికల బరిలోకి పల్లం రాజు

కాకినాడ జిల్లాకు చెందిన కేంద్ర మాజీ మంత్రి ఎం.ఎం. పళ్లంరాజు పదేళ్ల తర్వాత మళ్లీ ఎన్నికల బరిలోకి దిగారు. కాకినాడ లోక్‌సభ స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థిగా అధిష్టానం ఆయన్ని ఎంపిక చేసింది. సుదీర్ఘకాలంగా కాకినాడ పార్లమెంటు నియోజకవర్గంతో ఆయన కుటుంబానికి అవినాభావ సంబంధం ఉంది. ఆయన తాత, తండ్రి కూడా కాకినాడ పార్లమెంటు స్థానానికి ప్రాతినిధ్యం వహించారు. తాత పళ్లంరాజు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షునిగా, రాష్ట్ర మంత్రిగా పనిచేశారు. తండ్రి సంజీవరావు ఇందిరా గాంధీ మంత్రివర్గంలో ఎలక్ట్రానిక్స్ మంత్రిగా సేవలందించారు. ఈయన మూడు సార్లు ఎంపీగా విజయం సాధించారు. రెండు సార్లు కేంద్రమంత్రిగా పని చేశారు. మన్మోహన్ సింగ్ కేబినెట్‌లో రక్షణ,మానవ వనరుల శాఖామంత్రిగా పని చేశారు. రాష్ట్ర విభజన నేపథ్యంలో 2014, 2019 ఎన్నికల్లో ఆయన పోటీకి దూరంగా ఉన్నారు. పీసీసీ అధ్యక్షుల షర్మిల, రాహుల్ సూచన మేరకు ఆయన మళ్లీ పోటీకి దిగుతున్నారు.

పళ్లం రాజు తొలిసారిగా 1989 ఎన్నికల్లో కాకినాడ పార్లమెంటు స్థానానికి పోటీ చేసి విజయం సాధించారు. ఆ తర్వాత 1991లో తోట సుబ్బారావు చేతిలో ఓటమి పాలయ్యారు. 1996, 98, 99 ఎన్నికల్లో కూడా ఆయనకు ఓటమి తప్పలేదు. 1999 ఎన్నికల్లో మాత్రం అసెంబ్లీకి పోటీ చేసి పరాజయం పాలయ్యారు. 2004లోనూ, 2009 లోనూ వరుసగా విజయం సాధించారు. 2014లో మాత్రం కాంగ్రెస్ పరిస్థితి పూర్తిగా తారుమారు కావడంతో పళ్లంరాజు ఆశలు గల్లంతయ్యాయి. 2019 ఎన్నికల్లో బరిలోకి దిగుదామని ఆశించినా పరిస్థితులు కలిసి రాలేదు. ఈ నేపథ్యంలోనే 2024 ఎన్నికల్లో ఆయన బరిలోకి దిగడంతో ఆసక్తికరంగా మారింది. ఈ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో రాజకీయంగా చర్చనీయాంశం కాబోతుంది. మెట్ట ప్రాంతంలో సొంత సామాజిక వర్గంలో పళ్లంరాజు ఫాలోయింగ్ కూడా ఉంది. జిల్లా వ్యాప్తంగా బంధుత్వాలు కూడా ఉన్నాయి. అనుచరులు కూడా పెద్ద సంఖ్యలోనే రాజుకు ఉన్నారు. దీంతో ఆయన గెలుపే లక్ష్యంగా ప్రచారం జరుపనున్నారు.

అలాగే రాజమహేంద్రవరం నుంచి సీనియర్ నాయకులు గిడుగు రుద్రరాజు బరిలోకి దిగనున్నారు. కాంగ్రెస్‌లో ఆది నుంచి ఆయన పెద్ద నాయకునిగా ఉన్నారు. ఆయన కూడా ఈ ఎన్నికల్లో అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు.

మిల్లులోపల బైఠాయించిన కార్మికులు

పేపర్‌మిల్లు కార్మికుల మెరుపు సమ్మె

- నూతన వేతన ఒప్పందం చేయాలని డిమాండ్
- యాజమాన్యం మొండి వైఖరిపై నిరసన

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

రాజమండ్రి ఆంధ్రా పేపర్ మిల్ కార్మికులు మంగళవారం మధ్యాహ్నం నుంచి మెరుపు సమ్మెకు దిగారు. వేతన ఒప్పందం కాల పరిమితి పూర్తయ్యి నాలుగేళ్లు అయినా నూతన వేతన ఒప్పందం చేయకుండా యాజమాన్యం మొండిగా వ్యవహరించడానికి నిరసనగా బి షిఫ్ట్ ఉన్న పర్మినెంట్, కాంట్రాక్టు కార్మికులు మిల్లు లోపల బైఠాయించారు.

పాత వేతన ఒప్పందం 2020 జూన్ 30తో ముగిసిపోయింది. అప్పటి నుంచి నూతన వేతన ఒప్పందం చేయకుండా యాజమాన్యం నిరంకుశంగా వ్యవహరిస్తోంది. చట్ట బద్ధంగా అనేక పద్ధతుల్లో పోరాడినా ఎలాంటి ప్రయోజనం లేదు. దీంతో నెల రోజుల క్రితం మిల్లులో ఉన్న 11 రిజిస్టర్డ్ కార్మిక సంఘాలు కలిసి సమ్మె నోటీస్ ఇచ్చాయి. ఆ తరువాత ఏలూరు కార్మిక శాఖ జాయింట్ కమిషనర్ వద్ద యాజమాన్యం, కార్మిక సంఘాల జాయింట్ మీటింగ్‌లో జరిగింది. కార్మిక శాఖ అధికారులు, యాజమాన్యం చేసిన సూచన మేరకు 11 సంఘాలు ఉమ్మడిగా వేతన ఒప్పందానికి సంబంధించిన డిమాండ్స్ అందించాయి. కాని యాజమాన్యం చర్చలకు పిలిచి వేతన ఒప్పందం చేయలేమని మొండిగా వ్యవహరించింది. దీంతో యూనియన్ నాయకులు మళ్లీ కార్మిక శాఖ అధికారులను ఆశ్రయించారు. వేతన ఒప్పంద చేయాలని కార్మిక శాఖ జాయింట్ కమిషనర్ యాజమాన్యానికి సూచించారు. ఆ సూచనలను యాజమాన్యం పెడచెవిన పెట్టడంతో గత్యంతరం లేక కార్మికులు మెరుపు సమ్మెకు దిగారు. వారికి బయట నుంచి కార్మికులు, నాయకులు మద్దతు తెలిపారు.

తక్షణమే వేతన ఒప్పందం చేయాలి

ఎపి పేపరు మిల్లు యాజమాన్యం నిరంకుశ వైఖరి అవలంబించడం తగదు. అధికారుల ఆదేశాలను సైతం నిర్లక్ష్యం చేయడం శోచనీయం. తక్షణమే కార్మికులతో చర్చలు జరపాలి. నూతన వేతన ఒప్పందం చేయాలి. అదే విధంగా ఇతర సమస్యలను పరిష్కరించాలి. లేని పక్షంలో అన్ని కార్మిక సంఘాలను కలుపుకుని పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తాం.

- టి.అరుణ్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు

సర్వ మతాల పట్ల బాధ్యతతో వ్యవహరిస్తా...

జనసేన అధినేత పవన్ కళ్యాణ్

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి, పిఠాపురం, యు.కొత్తపల్లి

రాజకీయ పార్టీ అధినేతగా సర్వ మతాలు, సర్వ ధర్మాల పట్ల సమాన బాధ్యతతో వ్యవహరిస్తానని జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ అన్నారు. నాలుగో రోజు పర్యటనలో భాగంగా మంగళవారం పిఠాపురం పట్టణంలోని చారిత్రక ఆంధ్ర బాప్టిస్ట్ సెంటినరీ చర్చిని సందర్శించారు. ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ 'తనను తాను తగ్గించుకున్న వాడు హెచ్చింపబడతాడు' అన్న బైబిల్ సూక్తే తనకు దిక్సూచీ అన్నారు. పార్టీ కాకినాడ పార్లమెంటు అభ్యర్థి తంగెళ్ల ఉదయ్‌శ్రీనివాస్, క్రైస్తవ మత పెద్దలు ఎలీషా బాబు, తమోఫిలిన్, గువ్వల సాల్మన్ రాజు పాల్గొన్నారు. అనంతరం యు.కొత్తపల్లి మండలం పొన్నాడలో బషీర్ బీబీ ఔలియా (బంగారు పాప) దర్గాను ఆయన సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. చందనం పూసి, వస్త్రం సమర్పించారు. తరువాత మహిళలు, రైతులు, కార్మికులు, యువత, ఆటో డ్రైవర్లు తదితరులను కలిసి మాట్లాడారు.

అనుమతి లేక మహిళా సమావేశం వాయిదా

యు.కొత్తపల్లిలోని ఒక ప్రైవేటు ఫంక్షన్ హాలులో మంగళవారం మధ్యాహ్నం తర్వాత పవన్ కళ్యాణ్ మహిళలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి అనుమతులు లేవని అధికారులు తెలియజేయడంతో పవన్ కళ్యాణ్ వారితో పూర్తిస్థాయిలో మాట్లాడకుండానే వెళ్లిపోయారు. ఎటువంటి రాజకీయ ప్రసంగాలు లేకుండానే ఆయన పది నిమిషాలు ఉండి వెనుతిరిగారు. 48 గంటలకు ముందే అనుమతి కోసం దరఖాస్తు చేసినా అధికారులు పర్మిషన్ ఇవ్వలేదని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి సమస్యను పరిష్కరించే బాధ్యత తీసుకుంటానని, తనకు ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు.

మహిళలతో కరాచలనం చేస్తున్న పవన్‌కళ్యాణ్

చంద్రబాబు సభా స్థలం పరిశీలన

ప్రజాశక్తి-నల్లజర్ల

నల్లజర్లలో ఈ నెల 4వ తేదీన మాజీ ముఖ్యమంత్రి, టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నిర్వహించే బహిరంగ సభ ప్రదేశాన్ని మంగళవారం కొవ్వూరు డిఎస్‌పి రామారావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా కొవ్వూరు సబ్ డివిజన్ పరిధిలో 500 మందిపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట సిఐ దుర్గాప్రసాద్, ఎస్‌ఐ వెంకట సురేష్ పాల్గొన్నారు.

ఇసుక అక్రమ డ్రెడ్జింగ్ ఆపాలి : సిపిఎం

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

సమావేశంలో మాట్లాడుతున్న అరుణ్

గోదావరి నదిలో సాగిస్తున్న ఇసుక అక్రమ డ్రెడ్జింగ్‌ను వెంటనే ఆపాలని, గోదావరి ఒడ్డున ఉన్న వారికి తాగునీటి సమస్య పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి టి.అరుణ్ డిమాండ్ చేశారు. శ్యామల సెంటర్‌లోని సిపిఎం కార్యాలయంలో మంగళవారం పార్టీ జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. వేసవి ఎండలు పెరుగుతున్న సమయంలో ప్రజలు ఎదురుకుంటున్న తాగునీటి సమస్యను పాలకులు పరిష్కరించలేదన్నారు. నగరంలో లూథర్ గిరి, వాంబే కాలనీ, గాదిరెడ్డి నగర్, ఆనంద్ నగర్, తారకరామ నగర్, పద్మావతి నగర ప్రాంతాల్లో ప్రజలు నీటి సమస్య ఎదుర్కొంటున్నారని చెప్పారు. రాజమహేంద్రవరం రూరల్ కాతేరు, వెంకటనగరం గ్రామాల్లో నిరంతరం నీటి సమస్య ఉందన్నారు. పాలక మండలి లేకపోవడంతో అధికారుల ప్రతేక పాలనలో మరిన్ని సమస్యలు వస్తున్నాయన్నారు. గోదావరికి అటువైపు ఉన్న కొవ్వూరులో నేటికీ వేసవి వచ్చిందంటే మంచి నీటి ఎద్దడి ఉందన్నారు. నగరంలో రూ.కోట్ల కార్పొరేషన్ సాధారణ నిధులను సుందరీకరణ పేరుతో రాళ్ళ పాలు చేశారు తప్ప మంచినీటి సరఫరాపై ఖర్చు చేయాలనే తలంపు లేకపోవడం దురదష్టకరం అన్నారు. గోదావరి నదిలో చేస్తున్న ఇసుక అక్రమ డ్రెడ్జింగ్ వల్ల భూగర్భ జలాలు అడుగటుతున్నాయని అన్నారు. అనేక రేవుల్లో అక్రమ మైనింగ్ జరుగుతున్న అధికారులకు పట్టడం లేదన్నారు. ఈ సమావేశంలో పార్టీ నగర కార్యదర్శి బి.పవన్, జిల్లా కమిటీ సభ్యులు బి.రాజులోవ, ఎం.సుందర్ బాబు, ఎస్ఎస్.మూర్తి పాల్గొన్నారు.

చెక్‌పోస్టును తనిఖీ చేస్తున్న జెసి తేజ్ భరత్

పొట్టిలంకలో జెసి తనిఖీలు

ప్రజాశక్తి-కడియం

సార్వత్రిక ఎన్నికలు ఓటర్లు స్వేచ్ఛగా ఓటు వేసేందుకు, ఓటర్లను ఎటువంటి ప్రలోభాలకు గురి కాకుండా ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, చెక్ పోస్ట్ బృందాలు తనిఖీలు ముమ్మరం చెయ్యాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ కె.మాధవీలత ఆదేశించారని జెసి తేజ్‌భరత్ తెలిపారు. మంగళవారం ఆయన పొట్టిలంక చెక్ పోస్ట్ వద్ద తనిఖీలు నిర్వహించారు. ఓటర్లను ప్రలోభాలకు గురి చేసేందుకు వివిధ మార్గాల ద్వారా నగదు, వస్తువులు, మద్యం తదితరాలు తరలించే అవకాశం ఉందని తెలిపారు. చెక్ పోస్ట్‌ల వద్ద సిబ్బంది సమయ పాలన ఖచ్చితంగా పాటించాలని, నిఘా నిర్వహణలో నిబద్ధత, ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాల ఉల్లంఘనపై కేసులు నమోదు చేయలని ఆదేశించారు. చెక్ పోస్ట్ వద్ద షిఫ్ట్‌ల వారీగా విధులను నిర్వర్తించే వారు విధిగా హాజరు రిజిస్టర్‌లో సంతకాలు చెయ్యాలని ఆదేశించారు. చెక్ పోస్ట్‌ల సిసి కెమేరాల పనితీరు విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. ఆయన వెంట తహాశీల్దార్ బి.రమాదేవి, సిఐ బి.తులసీధర్, డిటి సుధీర్, తదితరులు పాల్గొన్నారు.

42 మంది వాలంటీర్ల రాజీనామా

కడియం : మాధవరాయుడుపాలెం, కడియం, వేమగిరి గ్రామాలకు చెందిన 42 మంది వాలంటీర్లు మంగళవారం మూకుమ్మడిగా రాజీనామా చేశారు. మాధవరాయుడుపాలెం గ్రామానికి చెందిన వారు 30 మంది, కడియంకు చెందిన 10 మంది, వేమగిరికి చెందిన ఇద్దరు తమ రాజీనామా పత్రాలను ఎంపిడిఒ జి.రాజ్‌మనోజ్‌కు అందజేశారు. తెలుగుదేశం నాయకులు వాలంటీర్లను ఉగ్రవాదులతో పోల్చినందుకు మనస్తాపం చెంది రాజీనామాలు చేస్తున్నట్లు వాలంటీర్లు పేర్కొన్నారని ఎంపిడిఒ తెలిపారు.

11వ రోజుకు లారీ కార్మికుల సమ్మె

దేవరపల్లి : దుద్దుకూరులో లారీ కార్మికుల సమ్మె మంగళవారం 11వ రోజుకు చేరింది. యజమానులు కార్మికులకు జీతాలు పెంచే విషయంలో నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తున్నారని, వేతనాలు పెంకేమ వరకూ సమ్మె విరమించేది లేదని కార్మిక సంఘ నాయకులు ఎస్‌కె.మస్తాన్ ఆకాష్ స్పష్టం చేశారు. వైసిపి నాయకులు కాంద్రు రామకష్ణ, కొడవటి బుజ్జిబాబు, గల్లా శ్రీను, బుల్లెట్ పోసి కార్మికులకు మద్దతు తెలిపారు.

వైసిపి నేతల బాహాబాహీ

తాళ్లపూడి : వైసిపి రాజమండ్రి పార్లమెంటు అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ సమక్షంలో పార్టీలో విభేదాలు బహిర్గతమయ్యాయి. మంగళవారం రాత్రి శ్రీనివాస్ తిరుగుడుమెట్ట గ్రామానికి వచ్చిన సమయంలో పార్టీలోని రెండు వర్గాలు బాహా బాహీకి దిగడంతో సర్ది చెప్పలేని ఎంపీ అభ్యర్థి శ్రీనివాస్ అక్కడి నుంచి వెళ్లిపోయారు.

ప్రతి ధాన్యపు గింజకూ మద్దతు ధర

ప్రజాశక్తి-కొవ్వూరు రూరల్

ఈ ఏడాది రబీ సీజన్‌లో రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజకూ మద్దతు ధరను అందించి కొనుగోలు చేస్తామని కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత తెలిపారు. మంగళవారం కాపవరంలో జాయింట్ కలెక్టర్ తేజ్ భరత్, సబ్ కలెక్టర్ ఆశుతోష్ శ్రీవాత్సవ్‌తో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 229 ఆర్‌బికె కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. గత ఖరీఫ్ సీజన్‌లో రైతుకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా గన్నీ బ్యాగులను ముందుగానే ఆర్‌బికెల్లో ఉంచి రైతు నుంచి ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేశామన్నారు. ఈ రబీలో కూడా సీజన్‌కు సంబంధించి ఈ క్రాప్ బుకింగ్ ఇప్పటికే పూర్తయినందున, అధికారులు అప్రమత్తతో 229 ఆర్‌బికె కేంద్రాల్లో ముందుగానే గన్నీ బ్యాగులను ఉంచుకుని రైతు తెచ్చిన ధాన్యాన్ని తేమ శాతాన్ని పరిశీలించి మిల్లర్లకు పంపించాలని ఆదేశించారు. హార్వెస్టింగ్‌కు వారం రోజులు ముందుగానే షెడ్యూల్ నిర్ణయించి, హమాలీలను ఏర్పాటు చేసి, వాహనాలకు సంబంధించి జియో టాగింగ్ పూర్తి చేయాలన్నారు. దళారీ వ్యవస్థ లేకుండా నూరు శాతం ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర రైతులకు అందే విధంగా చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. మిల్లర్స్ ఎక్కడా రైతులను ఇబ్బంది పెట్టకుండా తేమ శాతాన్ని బట్టి సకాలంలో ధాన్యాన్ని తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఎన్నికల ప్రక్రియ, షెడ్యూల్ నేపథ్యంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి అని పేర్కొన్నారు. రైతు ఎటువంటి ఇబ్బందులు వచ్చిన సకాలంలో సమస్యను పరిష్కరించేందుకు జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఆర్‌డిఒ, తహాశీల్దారు కార్యాలయాల్లో ఫోన్ నెంబర్లు సహా కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 229 కొనుగోలు కేంద్రాల ద్వారా 3 లక్షల 20 వేల మెట్రిక్ టన్నులు ధాన్యం సేకరణ లక్ష్యాలను నిర్దేశించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల శాఖ డిఎం టి.రాధిక తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్

ఓటింగ్ శాతం పెంచేందుకు చర్యలు

ప్రజాశక్తి-కడియం

రానున్న సార్వత్రిక ఎన్నికలలో 85 ఏళ్ల ఉన్న, 40 శాతం వైకల్యం ఉన్న వారికి హోమ్ ఓటింగ్ కోసం ఫారం 12డిలు స్వీకరిస్తున్నట్లు రాజమహేంద్రవరం రూరల్ ఆర్‌ఒ, జెసి ఎన్.తేజ్ భరత్ తెలిపారు. పొట్టిలంకలో 236 పోలింగ్ కేంద్రానికి చెందిన వృద్ధురాలు రేముళ్ల సుందరమ్మ నుంచి, వికలాంగురాలు నిర్మల నుంచి 12 డి ఫారాన్ని మంగళవారం జెసి జేసి తేజ్ భరత్ స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 85 ఏళ్ల ఉన్న ఓటర్లు, 40 శాతం, అంతకు మించి వైకల్యం ఉన్న ఓటరు ఇంటి వద్దనే ఓటు హక్కును వినియోగించుకునేందుకు అంగీకారం పత్రం తీసుకుని ఆ మేరకు వారికి రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఓటు వేసేందుకు అవకాశం కల్పిస్తామన్నారు. రూరల్ నియోజకవర్గ పరిధిలో 267 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, వాటిలో 85 ఏళ్ల పైబడిన ఓటర్లు 1,346 మంది, వికలాంగల ఓటర్లు 2,435 మంది ఉన్నట్లు తెలిపారు.

కార్టూ'నిజం'



మరో శవం డోర్ డెలివరీ

విస్తృతంగా పలువురు అభ్యర్థుల ప్రచారం

ప్రజాశక్తి-యంత్రాంగం

రాజమహేంద్రవరం టిడిపి రాజమహేంద్రవరం సిటీ అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్ 29వ డివిజన్‌లో మజ్జి రాంబాబు, రెడ్డి మణేశ్వరరావు ఆధ్వర్యాన మంగళవారం నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. బిజెపి నాయకులు క్షత్రియ బాలసుబ్రహ్మణ్యం సింగ్, రుంకాని విజయ్, అట్టాడ రవి, బోను ఈశ్వరి, సూరంపూడి శ్రీవారి, కర్రి సతీష్ పాల్గొన్నారు. **తాళ్లపూడి** టిడిపి కొవ్వూరు నియోజకవర్గం అభ్యర్థి ముప్పిడి వెంకటేశ్వరరావు తాళ్లపూడిలో ముప్పిడి ప్రారంభించారు. పార్టీలో చేరిన పలువురు యువకులకు కండువా కప్పి ఆహ్వానించారు. నామన పరమేశ్వరరావు, జి.వెంకటేశ్వరరావు, ఉడతా వీరేంద్ర పాల్గొన్నారు. **చాగల్లు** ఊనగట్లలో ప్రజా ఆశీర్వాదం కార్యక్రమంలో వైసిపి కొవ్వూరు అభ్యర్థి, గోపాలపురం ఎంఎల్‌ఎ తలారి వెంకట్రావు పాల్గొన్నారు. గడపగడపకు వెళ్లి గెలిపించాలని కోరారు. **నల్లజర్లలో** మంత్రి తానేటి వనిత ప్రచారం నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కారుమంచి రమేష్, తమ్ముండ్రు రమేష్, ఎలమర్తి వాసు, బొప్పన సత్యనారాయణ చుక్క నరసింహారావు, గగ్గర శ్రీనివాస్ పాల్గొన్నారు.

వేసవిలో ప్రజల ఆరోగ్య పరిరక్షణకు చర్యలు

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

వేసవిలో ప్రజల ఆరోగ్య రక్షణకు చర్యలు తీసుకుంటున్నట్లు డాక్టర్ కె.వెంకటేశ్వరరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వడదెబ్బకు గురయ్యే వారికి సత్వరం వైద్య సేవలు అందించేందుకు క్రలెక్టర్ ఆదేశాల మేరకు అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్లలో తగిన ఏర్పాట్లు చేసినట్టు పేర్కొన్మారు. ఒఆర్ఎస్ ప్యాకెట్లతో పాటు వైద్య సేవలను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. బస్టాండ్లు, ప్రధాన జంక్షన్లు, వారపు సంతల్లో ఒఆర్ఎస్ ప్యాకెట్లను ప్రజలకు పంపిణీ చేసే విధంగా పిహెచ్‌సిల వైద్యులు, సంబంధిత ఎఎన్ఎంలు బాధ్యత తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లో చిన్నపిల్లలు, వృద్ధులను వైద్య సిబ్బంది పరిశీలించి ఒఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేసి, వాటి వినియోగంపై అవగాహన కల్పించాలని తెలిపారు. 108, 104 వాహనాల్లో కూడా పూర్తి స్థాయిలో ఒఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలని, వడదెబ్బకు గురైతే 108 వాహనాల ద్వారా సకాలంలో ఆసుపత్రికి తరలించాలని పేర్కొన్నారు. వేసవిలో సురక్షిత తాగునీటిని సేవించడంతోపాటు ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. అతి తీవ్రమైన ఎండలో పని చేసే రైతులు, వ్యవసాయ కూలీలు, ఇతర కార్మికులు అప్రమత్తంగా ఉండాలని, ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు సురక్షిత ప్రాంతాల్లో విశ్రాంతి తీసుకోవడం మంచిదని పేర్కొన్నారు. అధిక ఉష్ణోగ్రతలు ఉన్నపుడు గొడుగు వాడాలని, తెలుపు రంగు కాటన్ వస్త్రాలను ధరించాలని సూచించారు. ఉప్పు కపిన మజ్జిగ లేదా గ్లూకోజు కలిపిన నీటిని తాగాలన్నారు. వడదెబ్బకు గురైన వారిని తక్షణమే శీతల ప్రాంతానికి చేర్చి ప్రథమ చికిత్స అందించాలన్నారు.

ఓటరుగా నమోదుకు చివరి అవకాశం

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

జిల్లాలో ఏప్రిల్ 1వ తేదీ నాటికి 18 ఏళ్లు నిండిన యువ ఓటర్లు ఫారం 6 ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఉందని, ఓటర్లు చిరునామా మార్పు కోసం ఫారం 8 ద్వారా అవకాశం ఉందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. యువ ఓటర్లు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఆన్‌లైన్‌లో ఓటు హక్కు కోసం ఫారం 6 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని పిలుపు ఇచ్చారు. ఎన్నికల నేపథ్యంలో బదలీపై వచ్చిన అధికారులు ఫారం 8 ద్వారా జిల్లాకు తమ ఓటు హక్కును బదిలీ చేసుకోవడం లేదా చిరునామా మార్పు కోసం దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ఏప్రియల్ 14లోగా ఇసిఐ వెబ్‌సైట్ లేదా ఓటర్ హెల్ప్‌లైన్‌లో దరఖాస్తుకు ఇదే చివరి అవకాశం అన్నారు. కొత్తగా నమోదైన ఓటర్లకు, చిరునామా మార్పు, లేదా బదిలీ అయ్యిన వారికి పోలింగ్ రోజున ఓటు హక్కును వినియోగించుకునేందుకు వారి పేర్లు వివరాలను అనుబంధ ఓటరు జాబితాలో పొందుపరుస్తారని కలెక్టర్ తెలిపారు.

అరుణకు పలువురి అభినందన

కొవ్వూరు రూరల్ : కాంగ్రెస్ పార్టీ కొవ్వూరు నియోజకవర్గ అభ్యర్థిగా అరిగెల అరుణకుమారి ఎంపికవడంతో ఆమెకు పలువురు అభినందనలు తెలిపారు. అరుణ 2014, 2019లో కొవ్వూరు నుంచి కాంగ్రెస్ పార్టీ తరపున పోటీలో నిలిచారు. ఆమె గతంలో పంచాయితీ ప్రెసిడెంట్ పని చేశారు.

వైసిపి దురాగతాలను తిప్పికొట్టాలి

నల్లజర్ల : వైసిపి దురాగతాలను తిప్పి కొట్టేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపాలపురం అభ్యర్థి మద్దిపాటి వెంకటరాజు అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయం వద్ద మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఖజానాలో డబ్బు లేకుండా తోడేసిన అధికార పక్షం పెన్షన్లు ఇచ్చేందుకు మూడు రోజులు గడువు తీసుకుందని ఈ విషయాన్ని కేవలం ప్రతిపక్షంపై బురద జల్లేందుకు వినియోగిస్తోందని విమర్శించారు. జనసేన జిల్లా కన్వీనర్ అచ్యుత సత్యనారాయణ మాట్లాడారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి

గోపాలపురం : ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని గోపాలపురం నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కె.శివజ్యోతి, ట్రైని డిప్యూటీ కలెక్టర్ పి.సువర్ణ అన్నారు. ఓటు హక్కుపై మంగళవారం తహాసీల్దార్ కార్యాలయం నుండి బస్ స్టాండ్ వరకూ నిర్వహించిన అవగాహన ర్యాలీలో వారు పాల్గొని మాట్లాడారు. నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఎటువంటి భయాందోళనలకు గురికావదని ఓటర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దారు వనజాక్షి, ఎంపిడిఒ కె.రమేష్, డిటి కృష్ణ, రాజ్ మనోహర్ పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో బాలుడు మృతి

ప్రజాశక్తి - కరప

మండలంలోని పెద్దకొత్తూరు గ్రామ శివారు జానకిరామ రైస్ మిల్లు ఎదురుగా మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో బాలుడు మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మంగళవారం ఉదయం రామచంద్రాపురం మండలం ఓదూరు గ్రామానికి చెందిన బుంగా తనీష్ మాధవం (15) మోటారు సైకిల్‌పై తన స్నేహితుడును కలవడానికి వేములవాడకు బయలుదేరాడు. పెదకొత్తూరు గ్రామ శివారున గల జానకిరామ రైస్ మిల్లు వద్ద కాకినాడ నుంచి రామచంద్రపురం వైపు వెళ్తున్న ఆర్‌టిసి బస్సు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆ బాలుడు తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు 108లో కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో ఆ బాలుడు మృతి చెందినట్లు ఎస్ఐ టి.రామకృష్ణ వెల్లడించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

మండలంలోని ఎండపల్లి గ్రామానికి చెందిన కరణం సత్తిబాబు(50)రోడ్డు ప్రమాదంలో మంగళవారం రాత్రి మృతి చెందాడు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలు..వాకతిప్ప నుంచి సైకిల్ పై వస్తుండగా ఉప్పాడ నుంచి వచ్చే లారీ ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో సత్తిబాబుకి తీవ్ర గాయాల పాలయ్యాడు. స్థానికులు కొత్తపల్లి ఆసుపత్రికి తీసుకెళ్లె క్రమంలో మార్గ మధ్యలో మృతి చెందాడు. కొత్తపల్లి ఎస్ఐ స్వామి నాయుడు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వాహనాలను పక్కకు తొలగిస్తున్న పోలీసులు

మూలస్థానం వద్ద రోడ్డు ప్రమాదం

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని మూలస్థాన అగ్రహారం 216ఏ జాతీయ రహదారిపై మంగళవారం తెల్లవారు జామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలైనట్లు హైవే పెట్రోలింగ్ అధికారులు తెలిపారు. స్థానికుల వివరాలు ప్రకారం రాజమహేంద్రవరం వైపు నుండి రావులపాలెం వైపు ఇటుక లోడుతో వెళుతున్న ట్రాక్టర్ ను అదే మార్గంలో వెళుతున్న టిప్పర్ లారీ ఢీకొంది. దీంతో ట్రాక్టర్‌పై కూర్చున్న మూలస్థాన అగ్రహారానికి చెందిన ఎం.రామకృష్ణకు తీవ్ర గాయాలైనట్లు వారు తెలిపారు. అలాగే మొదటిగా ద్విచక్ర వాహనాన్ని ఢీకొని, తర్వాత ట్రాక్టర్‌ను ఢీకొన్నట్టు, ద్విచక్ర వాహనంపై ఉన్న వ్యక్తి ప్రమాదం నుంచి బయటపడినట్లు తెలిపారు. ఎస్ఐ ఎల్.శ్రీను నాయక్ తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకుని హైవేపై ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా భారీ క్రేన్‌తో వాహనాలను పక్కకు తొలగించారు. తీవ్ర గాయాలైన రామకృష్ణను రాజమహేంద్రవరం ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంపై ఎస్ఐ దర్యాప్తు చేస్తున్నారు.

మోటార్ సైకిల్ చోరీ కేసులో ఇద్దరు అరెస్ట్

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

అంగర పోలీస్ స్టేషన్ పరిధిలో మోటార్ సైకిల్ చోరీ కేసులో ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు అంగర ఎస్ఐ అందే పరదేశి తెలిపారు. మంగళవారం ఆయన తెలిపిన వివరాలు ప్రకారం అంగర గ్రామానికి చెందిన మోటిపల్లి సురేంద్ర, కోరుమిల్లి గ్రామానికి చెందిన సుంకర నరేష్ మోటార్ సైకిల్‌ను చోరీ చేశారు. ఈ ఘటనపై అందిన ఫిర్యాదు మేరకు వారి వద్ద నుంచి సోమవారం మోటార్ సైకిల్ ను స్వాధీనపరుచుకున్నామన్నారు. నిందితులను ఆలమూరు జెఎఫ్‌సిఎం కోర్టుకు తరలించగా రిమాండ్ విధించినట్లు ఎస్ఐ తెలిపారు.

వరకట్నం కేసులో ఐదుగురికి జైలు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

వరకట్నం కేసులో ఐదుగురికి జైలు, జరిమానాను విధిస్తూ న్యాయమూర్తి తీర్పు నిచ్చారని ఎస్‌పి కార్యాలయం ఒక ప్రకటనలో పేర్కొంది. శ్రీకాకుళానికి చెంది శ్రీదంతా లక్ష్మీలావణ్య, రాజమహేంద్రవరానికి చెందిన కానిస్టేబుల్ గుజ్జల రవికి ఇచ్చి 2019 ఫిబ్రవరి 10న వివాహం చేశారు. రాజమహేంద్రవరంలోని రైల్వే క్వార్టర్స్‌లో కాపురం పెట్టారు. కొంత కాలం వీరి కాపురం సజావుగానే సాగింది. తరువాత నుంచి అధిక కట్నం కోసం లావణ్యను భర్త రవి, మామగారు రాములు, అత్త రమణమ్మ, ఆడపడుచులు బొమ్మిడి సుందరమ్మ, తుంగాన జయలక్ష్మి వేధింపులకు దిగారు. దీంతో 2021సెప్టెంబర్ 11న లావణ్య ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. దీనిపై లావణ్య తండ్రి శ్రీదంతా నరసింహమూర్తి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు అప్పటి టూ టౌన్ సిఐ ఎ.వెంకటేశ్వరరావు కేసు నమోదు చేశారు. నేరం రుజువు కావడంతో గుజ్జల రవికి ఏడేళ్ల జైలు, రూ.10వేల జరిమానా, మిగిలిన వారికి మూడేళ్ల జైలు, రూ.వేయి చొప్పున జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు నిచ్చారు. ఈ కేసులో ముద్దాయిలకు శిక్ష పడేలా కృషి చేసిన డిఎస్‌పి అంబికాప్రసాద్, టుటౌన్ సిఐ వి.శ్రీనివాసరావు, పిపి ఎం.ఎ.భాషా, కోర్ట్ హెడ్ కానిస్టేబుల్ సిహెచ్.శ్రీనివాస్‌రావులను ఎస్‌పి అభినందించారు.

సారా కేసులో ఇద్దరు అరెస్ట్

ప్రజాశక్తి - గోపాలపురం

సారా బట్టీలపై దాడులు నిర్వహించి బెల్లపు ఊట, సారాను ధ్వంసం చేసి ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ కె.సతీష్‌కుమార్ తెలిపారు. ఎస్‌పి పి.జగదీష్ ఆదేశాల మేరకు కొవ్వూరు డిఎస్‌పి కెసిహెచ్ రామారావు పర్యవేక్షణలో దేవరపల్లి సిఐ బాలసురేష్, ఎస్ఐ కెసతీష్‌కుమార్, సిబ్బందితో గోపాలపురం శివారు వడ్లవాని చెరువు వద్ద గల మెట్టపై సారా బట్టీపై దాడులు నిర్వహించారు. బుచ్చిపాలెం గ్రామానికి చెందిన బొమ్మిన లక్ష్మణరావు, స్వాతి భానుప్రసాద్‌లను అరెస్టు చేసినట్టు ఎస్ఐ తెలిపారు. ఈ దాడుల్లో 120 లీటర్ల సారాను సీజ్ చేసి, 5వేల లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసినట్లు తెలిపారు. సారా తయారీకి ఉపయోగించే గ్యాస్ సిలిండర్లు, డ్రమ్ములు సీజ్ చేసి కేసు నమోదు చేశామన్నారు.

యానాం వార్తలు

యానాంలో ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

కాంగ్రెస్ అభ్యర్థి ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి - యానాం

పుదుచ్చేరి లోక్ సభ స్థానం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సిటింగ్ ఎంపీ వి.వైద్ధిలింగంతోపాటు మాజీ ముఖ్యమంత్రి వి.నారాయణస్వామి మంగళవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. స్థానిక నాయకులు మల్లాడి సత్తిబాబు, దినేష్, కాటంశెట్టి రామూర్తి, గుత్తుల రామారావు, దున్నా చక్రవర్తి, లంక బంగారం, బీరాస్వామి, తదితరులు ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా స్థానిక అంబేద్కర్ సర్కిల్లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం యానాంలో మసీదులను సందర్శించి ముస్లిం పెద్దలను కలిశారు. అనంతరం ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీలోకి చేరారు.వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

పోస్టల్ బ్యాలెట్ కార్యక్రమంలో పాల్గొన్న ఎఆర్ఒ మునిస్వామి

పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ ప్రారంభం

ప్రజాశక్తి - యానాం

పుదుచ్చేరి లోక్‌సభ స్థానం ఎన్నికలకు సంబంధించి యానాంలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ మంగళవారం ప్రారంభం అయింది. యానాం నియోజకవర్గ అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ ఆర్.మునిస్వామి పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో వికలాంగులు, 85 సంవత్సరాలు వయస్సు పైబడిన ఓటర్లకు సంబంధించి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌ను నిర్వహించారు. ఇంటి వద్ద ఓటు హక్కును వినియోగించుకోవడానికి 302 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఇందులో తొలి రోజున 69 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. సిబ్బంది ఆయా ఓటర్ల ఇంటికి వెళ్లి ఓట్లు వేయించారు. ఈ పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియను ఈనెల ఆరవ తేదీ వరకు నిర్వహించనున్నారు. ఎప్రిల్ 19న పోలింగ్ జరగనుంది.

నగరాన్ని భ్రష్టు పట్టించిన టిడిపి : ఎంపీ

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

2014లో రాజమండ్రి ఎంపీగా గెలిచిన మురళీ మోహన్, 2019లో సిటీ ఎంఎల్ఎ ఆదిరెడ్డి భవానీ రాజమండ్రి నగరాన్ని ఏమి అభివృద్ధి చేశారో చెప్పగలరా అని ఎంపీ, వైసిపి సిటీ అభ్యర్థి మార్గాని భరత్ రామ్ ప్రశ్నించారు. మంగళవారం నగరంలోని 23వ వార్డులో ఆయన పర్యటించారు. ఆ వార్డులో ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలిసి మద్దతు కోరారు. నగరంలో ఎంపీగా ఆయన చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా మెయిన్ రోడ్డు ప్రధాన సెంటర్లో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. పదేళ్ల అధికారంలో ఉన్న టిడిపి నేతలు ఒక్క అభివృద్ధి పని కూడా చేయలేదని, ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలేశారని విమర్శించారు. ఓట్ల కోసం ప్రజల వద్దకు వచ్చి, గెలిచిన తరువాత కనబడని నాయకులకు, ఆ పార్టీకి ఎందుకు ఓటు వేయాలని ఎంపీ భరత్ ప్రశ్నించారు. తాను ఎంపీగా గెలిచిన నాటి నుంచీ ప్రజల మధ్యనే ఉన్నానని, నగరాన్ని అత్యద్భుతంగా తీర్చిదిద్దానని చెప్పారు. ఇంత అభివృద్ధి చేసి చూపిస్తుంటే ప్రతిపక్షాలు అవాకులు చెవాకులు మాట్లాడుతున్నాయన్నారు. చంద్రబాబు హయాంలో ఒక్క ప్రభుత్వ మెడికల్ కళాశాల కూడా ఆంధ్రాలో మంజూరు కాలేదని, సిఎం జనగ్ రాష్ట్రంలో ఏకంగా 16 ప్రభుత్వ మెడికల్ కళాశాలలు మంజూరు చేశారరని చెప్పారు. రాజమండ్రి ప్రభుత్వ మెడికల్ కళాశాలలో మొదటి సంవత్సరం తరగతులు ప్రారంభమయ్యాయని తెలిపారు. గోదావరి బండ్‌ను అద్భుతంగా తీర్చిదిద్దుతానని, నగర ప్రజలకు 24 గంటలూ మంచినీటి సరఫరా అయ్యేలా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రుడా ఛైర్మన్ రౌతు సూర్యప్రకాశరావు, నాయకులు అడపా శ్రీహరి, రావిపాటి రామచంద్రరావు, పొలసానిపల్లి హనుమంతరావు, వాకచర్ల కృష్ణ, అరవ సురేష్ పాల్గొన్నారు.

సిహెచ్‌సిలో డిసిహెచ్‌ఎస్ తనిఖీ

ప్రజాశక్తి-గోకవరం

గోకవరం సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం డిసిహెచ్‌ఎస్ సనత్ కుమారి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నూతనంగా నిర్మించిన ఆసుపత్రి భవనానికి విద్యుత్ ట్రాన్స్‌ఫారం 10 రోజుల్లో ఏర్పాటు చేస్తారన్నారు. ఎవరికైనా గుండెపోటుయ వస్తే గోకవరం సిహెచ్‌సిలో సుమారు రూ.50 వేల ఇంజక్షన్ అందుబాటులో ఉందని, ఇప్పటి వరకు ఇద్దరిని ఆ ఇంజక్షన్‌తో ప్రాణాపాయం నుంచి కాపాడారని తెలిపారు. వైద్యానికి వచ్చే ప్రజలందరూ కావాల్సిన మందులు, వ్యాక్సిన్స్ సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రికి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

హోమ్ ఓటింగ్‌కు దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి-తాళ్లపూడి

80 ఏళ్లు పైబడిన వృద్ధులు, 40 శాతం పైబడిన వికలాంగులలకు ఇంటి వద్ద నుంచే ఓటు వేయాలనుకుంటే అంగీకార పత్రాలు తీసుకుంటున్నట్టు సహాయ ఎన్నికల అధికారి సిహెచ్.శ్రీనివాసరావు తెలిపారు. సూపర్వైజర్ జోడాల వెంకటేశ్వరరావు, సిబ్బంది మంగళవారం ప్రక్కిలంక, పైడిమెట్ట గ్రామాల్లో హోమ్ ఓటింగ్ కార్యాచరణ చేపట్టారు. బిఎల్‌ఒలు కవిత, శాంతి, విజయ పాల్గొన్నారు.

నాయీ బ్రాహ్మణుల్లో రాజకీయ చైతన్యం రావాలి

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

నిస్వార్థంగా పది మందికీ సేవచేసే నాయీ బ్రాహ్మణుల్లో రాజకీయ చైతన్యం రావాలని రాజమండ్రి ఎంపీ, సిటీ వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి మార్గాని భరత్ రామ్ అన్నారు. మంగళవారం నగరంలోని నటరాజ్ థియేటర్ పక్కన కృష్ణా నగర్‌ని వివి.గార్డెన్స్‌లో నిర్వహించిన నాయీ బ్రాహ్మణుల ఆత్మీయ సమావేశంలో ఎంపీ భరత్ మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్ పేదల సంక్షేమానికి రూ.లక్షల కోట్లు వెచ్చిస్తున్నారని, అనేక సంక్షేమ పథకాలతో పేదల గుండెల్లో చోటు సంపాదించుకున్నారని తెలిపారు. ప్రజాప్రతినిధి అంటే ప్రజల కష్ట సుఖాలు తెలుసుకుని తదనుగుణంగా పని చేయాలన్నారు. జగనన్న పేదల అవసరాలు, కష్టాలు, అవస్థలు తెలుసు కాబట్టే వారికేమి కావాలో వాటిని సమకూరుస్తున్నారని తెలిపారు. జనాభా దామాషా ప్రకారం ప్రతి సామాజిక వర్గం చట్ట సభలలో అడుగు పెట్టాలనేదే సిఎం జగన్ ఆశయం అన్నారు. ఎంపీగా రాజమండ్రి నగరాన్ని అభివద్ధి చేశానని, ఎంఎల్ఏగా గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానన్నారు. ఈ సమావేశంలో రుడా ఛైర్మన్ రౌతు సూర్యప్రకాశరావు, రాజమండ్రి లోక్‌సభ వైసిపి అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్, మార్గాని నాగేశ్వరరావు, అడపా శ్రీహరి, నక్కా శ్రీనగేష్, అజ్జరపు వాసు, అందనాపల్లి సత్యనారాయణ, నక్కా చిట్టిబాబు పాల్గొన్నారు.

నోటీసు

మహారాజశ్రీ గుంటూరు ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జిగారి కోర్టులో
ఐ.ఏ. నెం. 3281/2023 ఇన్ ఏ.యస్. నెం. /2023

బిట్వీన్:
చెరుకుపల్లి పార్వతి అలియాస్ శివ పార్వతి ...పిటీషనర్/అప్పిలెంట్
మరియు
పోతినేని పాములు & ఇతరులు ...రెస్పాండెంట్స్
టు:
ఆర్-6: గరికపాటి వెంకటేశ్వరరావు, S/o.శివరామకృష్ణ, నివాసం: బొమ్మూరు గ్రామము, రాజమహేంద్రవరం(మం), తూర్పు గోదావరి జిల్లా.

పైనంబరులో పిటీషనర్ 46 రోజుల ఆలస్యంతో అప్పీలు దాఖలు చేసినారు. సదరు పిటీషన్లో శ్రీ కోర్టువారు 6వ రెస్పాండెంట్ అయిన మీకు అనేకసార్లు నోటీసులు పంపినప్పటికీ మీరు తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టువారు మీకు ఈపత్రికా ప్రకటన ద్వారా తెలియజేయమని ఆర్డర్‌వేసి యున్నారు. మీ యొక్క హాజరు నిమిత్తం సదరు కేసు ది.03-05-2024న వాయిదా వేసియున్నారు. కావున పై తెల్పిన వాయిదా రోజున మీరు స్వయముగా గానీ, మీ వకీలు ద్వారా గానీ పైన తెల్పిన కోర్టువారి యెదుట **ది.03-05-2024న ఉ॥గం॥10.30 ని.లకు** హాజరై మీ యొక్క అభ్యంతరములను, ఆక్షేపణలను తెలియపరచుకో వలసినదిగా కోరడమైనది. అటుల కానియెడల ఎవరికి ఎట్టి ఆక్షేపణలు, అభ్యంతరములు లేనట్లుగా పరిగణించి పైతెల్పిన పిటీషన్ను శ్రీ కోర్టువారు మీ పరోక్షమున తీర్మానము చేయుదురని ఇందు మూలముగా తెలియజేయటమైనది.

వాయిదా తేదీ: 03-05-2024.

డి. నాగబాబు,
పిటీషనర్/అప్పిలెంట్ తరపు అడ్వకేటు, గుంటూరు. సెల్: 9440759153

పోస్టల్ బ్యాలెట్స్‌కు దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

పోస్టల్ బ్యాలెట్ కోసం ఎన్నికల సమయంలో అత్యవసర విధుల్లో బాధ్యతలు నిర్వహించే వారు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని, ఆ మేరకు సంబంధిత ఫార్మాట్‌లో వివరాలు రెండు రోజుల్లో అందజేయాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ కె.మాధవీలత ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అత్యవసర సేవల అధికారులు, సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్‌పై అవగాహన కల్పించారు. కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ, కేంద్ర ఎన్నికల కమిషన్ దేశవ్యాప్తంగా 33 శాఖలకు చెందిన అత్యవసర సేవలు అందించే ఉద్యోగులకు, తదితరుకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును కల్పిస్తోందన్నారు. ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ ఖచ్చితంగా ఓటు వేయాలన్నదే ఎన్నికల సంఘం యొక్క సంకల్పం అన్నారు. ఆ మేరకు సంబంధిత అధికారులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించు కోవడానికి ఫారం 12డి ద్వారా అంగీకారం తెలియజేయ్యాల్సి ఉంటుందన్నారు. అందులో భాగంగానే నిర్ణీత ప్రొఫార్మాలో శుక్రవారం సాయంత్రానికల్లా నివేదిక అందజేయాలని ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియ సమయంలో అత్యవసర సేవలు అందించే క్రమంలో విధుల్లో ఉండే వారిని మాత్రమే అధికారులు గుర్తించి వివరాలు అందచెయ్యలన్నారు. ఇటీవల బదిలీపై వచ్చిన అధికారులు, ఉద్యోగులు వెంటనే స్థానికంగా పని చేస్తున్న చోటుకి ఓటు బదలీ ఫారం 8 నమోదు చేసుకొవాలని కలెక్టర్ మాధవీలత తెలిపారు. పోస్టల్ బ్యాలెట్‌కు సంబందించిన సమగ్రమైన సమాచారాన్ని నోడల్ అధికారి, జిల్లా హౌసింగ్ అధికారి ముత్యాల శ్రీనివాస్ ద్వారా నేరుగా పొందవచ్చునని కలెక్టర్ తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఒ జి.నరసింహులు, హౌసింగ్ పీడీ ఎం.శ్రీనివాస్, డిసిఒ ఆర్.శ్రీనివాస్ నాయుడు, ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ మాధవీలత

మానవత ఆధ్వర్యాన చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-చాగల్లు

మానవత స్వచ్ఛంద సేవా సంస్థ, చాగల్లు పంచాయతీ ఆధ్వర్యాన ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రాన్ని తహశీల్దారు ఎం.సావిత్రి, ఎస్ఐ పి.నాగరాజు మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చాగల్లు గ్రామపంచాయతీ ఇఒ ఎల్.రవికుమార్ మానవత రాష్ట్ర కన్వీనర్ బలుసు సత్యనారాయణ, జిల్లా సమన్వయ కమిటీ ఛైర్మన్ కె.సూర్యనారాయణ, మానవత నిడదవోలు, నల్లజర్ల మండల ఛైర్మన్లు తన్నీడి బోసు, బోగవల్లి వెంకట సుబ్బారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తహశీల్దారు సావిత్రి మాట్లాడుతూ వేసవికాలంలో మానవత సంస్థ ముందుకు వచ్చి చలివేంద్రం నిర్వహిస్తున్నందుకు అభినందనలు తెలిపారు. మానవత సభ్యులు ఆత్కూరి వెంకటేశ్వరరావు ఉషారాణి దంపతులు మజ్జిగ వితరణకు రూ.ఐదు వేల విరాళం ఇచ్చినందుకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు జజ్జవరపు వెంకట కృష్ణ ప్రసాద్, కొఠారి శ్రీనివాసరావు, శ్రీకాకుళం ఆంజనేయులు, పిచ్చుకల వెంకట సత్యనారాయణ, కొఠారి రాఘవులు, ముళ్ళపూడి భీమరాజు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

ప్రజాశక్తి-చాగల్లు

మండలంలో 16 రైతు భరోసా కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి కె.వేణుగోపాల్ తెలిపారు. చాగల్లు, నెలటూరు కేంద్రాల్లో తహశీల్దారు ఎం.సావిత్రమ్మ కేంద్రాలను ప్రారంభించారని తెలిపారు. మండలంలోని 3,200 హెక్టార్ల వరి పంట వేసినట్లు ఆయన తెలిపారు. సుమారు 30,000 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు అధికార యంత్రాంగం సిద్ధంగా ఉందని తెలిపారు. రైతు భరోసా కేంద్రాల్లో గోనె సంచులు రైతులకు అందుబాటులో ఉన్నాయని కోరారు.

ఇళ్ల వద్దే పింఛన్లు ఇవ్వాలి

ప్రజాశక్తి-గోకవరం

సామాజిక పెన్షన్‌లు ఇళ్ల వద్దే పంపిణీ చేయాలని ఎంపిడిఒ ఎం.గోవింద్‌కు టిడిపి నాయకులు సోమవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి హయాంలో రూ.200 నుంచి రూ.2000 వరకు పెంచడమే కాక నెలలో మొదటి తారీఖున లబ్ధిదారులకు అందే విధంగా చర్యలు తీసుకున్నట్టు తెలిపారు. ఈ ప్రభుత్వం అప్పులు దొరక్క పెన్షన్ లబ్ధిదారులను ఇబ్బందులకు గురి చేస్తోందన్నారు. గతంలో పంచాయతీ సెక్రెటరీ ద్వారా ఒక రోజులోనే పింఛన్లు పంపిణీ చేసేవారని, ఇప్పుడు పంచాయతీ ఉద్యోగులతో పాటు సచివాలయం ఉద్యోగులతో మరింత సులభంగా ఇంటికి వెళ్లి పింఛన్లు అందించవచ్చని తెలిపారు.

ఆటిజంపై అవగాహన

ప్రజాశక్తి - పెద్దాపురం, ఏలేశ్వరం

ప్రపంచ ఆటిజం దినోత్సవం సందర్భంగా స్థానిక మహాత్మా గాంధీ మున్సిపల్ పాఠశాల ఆవరణలోని భవిత పాఠశాలలో పాఠశాల హెచ్‌ఎం ఎంఎల్. శివజ్యోతి అధ్యక్షతన అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా హెచ్‌ఎం శివజ్యోతి మాట్లాడుతూ ఆటిజం అనేది జన్యుపరంగా తల్లి గర్భస్థ సమయంలో ఉన్నప్పుడు సమస్యలు రావడం వల్ల, నెలలు నిండకుండా పిల్లలు పుట్టినప్పుడు ఆటిజం వచ్చే అవకాశం ఉందన్నారు. గర్భస్థ సమయంలో ఇన్ఫెక్షన్లు రావడం వల్ల, సరైన పోషకాహారం తీసుకోకపోవడం వల్ల పుట్టే పిల్లలకు ఆటిజం వంటి లక్షణాలు వచ్చే అవకాశం ఉందన్నారు. అనుమానిత లక్షణాలు ఉంటే వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలన్నారు.

గ్రామపంచాయతీ కార్యాలయము, ములగపూడి

టెండరు ప్రకటన

రి.క. నెం.1/2024 — తేది.02-4-2024

కాకినాడ జిల్లా, రౌతులపూడి మండలం పరిధిలోని ములగపూడి గ్రామపంచాయతీ కార్యాలయంలో 2024-25 సం॥ (అనగా ఒక సం॥ కాలం వరకు ది. 01-04-2024 నుండి ది. 31-03-2025 వరకు) పారిశుద్ధ్య నిర్వహణ, రక్షిత మంచినీటి సరఫరా, వీధి దీపముల నిర్వహణకు అవసరమైన ఈ క్రింది సేవలు కాంట్రాక్ట్ లేబర్ పద్ధతిపై అందించుటకు ఆసక్తి గల వారి నుండి టెండర్లు కోరబడుచున్నవి.

వ.నెం.	పని మరియు వస్తువు వివరం	టెండరు ధరావత్తు రూ.లలో
1	పారిశుద్ధ్యపు సేవలు కొరకు నలుగురు (4)	100-00
2	వీధి దీపముల విడిభాగములు సరఫరా కొరకు	200-00
3	పారిశుద్ధ్య సామాగ్రి (బ్లీచింగ్, ముగ్గు, ఫినాయిల్ సప్లయి చేయుటకు)	200-00
4	స్టేషనరీ బుక్స్, ఫారాలు సరఫరా, ప్లమింగ్ సామాన్లు సరఫరా	200-00
5	బోర్‌వెల్ ఆపరేటర్-1	200-00
6	వీధి దీపములు రిపేరు చేయుటకు-1	200-00

పై సేవలందించుటకు ఆసక్తి గలవారు డిపాజిట్ రూ. 100 చెల్లించి తమకు కావాల్సిన నెలవారి వేతనం కోట్ చేసి టెండర్లు గ్రామపంచాయతీ కార్యాలయలో ది. 03-4-2024 తేదీన ఉదయం 11 గంటల లోపు దాఖలు చేయవలెను. అదేరోజు మధ్యాహ్నం 2 గంటలకు తెరవబడును. తక్కువ రేటు కోడ్ చేసిన టెండర్లను గ్రామపంచాయతీ ఆమోదమునకు లోబడి ఖాయపరచబడును. గ్రామపంచాయతీ వారి నియమ నిబంధనలకు లోబడి పనిచేయవలెను. మరియు గ్రామపంచాయతీ నిధుల లభ్యతను బట్టి ప్రతి నెల వేతనములు చెల్లించబడును. పని షరతులు గ్రామపంచాయతీలో అడిగి తెలుసుకొనవలెను. టెండరు ప్రకటనలలో తెలిపిన సేవల సంఖ్య గాని, నియమ నిబంధనలు గాని, మార్పు చేయుటకు గ్రామపంచాయతీకి పూర్తి అధికారం కలదు.

సం/- **తమరాల సత్యనారాయణ**, సర్పంచ్, ములగపూడి గ్రామపంచాయతి, రౌతులపూడి మండలం, కాకినాడ జిల్లా
సం/- **ఎస్.విమలకుమారి**, పంచాయతి కార్యదర్శి, ములగపూడి గ్రామపంచాయతి, రౌతులపూడి మండలం, కాకినాడ జిల్లా

గ్రామపంచాయతీ కార్యాలయము, బలరామపురం

టెండరు ప్రకటన

రి.క. నెం.1/2024 — తేది.02-4-2024

కాకినాడ జిల్లా, రౌతులపూడి మండలం పరిధిలోని బలరామపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో 2024-25 సం॥ (అనగా ఒక సం॥ కాలం వరకు ది. 01-04-2024 నుండి ది. 31-03-2025 వరకు) పారిశుద్ధ్య నిర్వహణ, రక్షిత మంచినీటి సరఫరా, వీధి దీపముల నిర్వహణకు అవసరమైన ఈ క్రింది సేవలు కాంట్రాక్ట్ లేబర్ పద్ధతిపై అందించుటకు ఆసక్తి గల వారి నుండి టెండర్లు కోరబడుచున్నవి.

వ.నెం.	పని మరియు వస్తువు వివరం	టెండరు ధరావత్తు రూ.లలో
1	పారిశుద్ధ్యపు సేవలు కొరకు నలుగురు (4)	100-00
2	వీధి దీపముల విడిభాగములు సరఫరా కొరకు	200-00
3	పారిశుద్ధ్య సామాగ్రి (బ్లీచింగ్, ముగ్గు, ఫినాయిల్ సప్లయి చేయుటకు)	200-00
4	స్టేషనరీ బుక్స్, ఫారాలు సరఫరా, ప్లమింగ్ సామాన్లు సరఫరా	200-00
5	బోర్‌వెల్ ఆపరేటర్-1	200-00
6	వీధి దీపములు రిపేరు చేయుటకు-1	200-00

పై సేవలందించుటకు ఆసక్తి గలవారు డిపాజిట్ రూ. 100 చెల్లించి తమకు కావాల్సిన నెలవారి వేతనం కోట్ చేసి టెండర్లు గ్రామపంచాయతీ కార్యాలయలో ది. 03-4-2024 తేదీన ఉదయం 11 గంటల లోపు దాఖలు చేయవలెను. అదేరోజు మధ్యాహ్నం 2 గంటలకు తెరవబడును. తక్కువ రేటు కోడ్ చేసిన టెండర్లను గ్రామపంచాయతీ ఆమోదమునకు లోబడి ఖాయపరచబడును. గ్రామపంచాయతీ వారి నియమ నిబంధనలకు లోబడి పనిచేయవలెను. మరియు గ్రామపంచాయతీ నిధుల లభ్యతను బట్టి ప్రతి నెల వేతనములు చెల్లించబడును. పని షరతులు గ్రామపంచాయతీలో అడిగి తెలుసుకొనవలెను. టెండరు ప్రకటనలలో తెలిపిన సేవల సంఖ్య గాని, నియమ నిబంధనలు గాని, మార్పు చేయుటకు గ్రామపంచాయతీకి పూర్తి అధికారం కలదు.

సం/- **పైల సీత**, సర్పంచ్, బలరామపురం గ్రామపంచాయతి, రౌతులపూడి మండలం, కాకినాడ జిల్లా
సం/- **మల్లేశ్వరరావు**, పంచాయతి కార్యదర్శి, బలరామపురం గ్రామపంచాయతి, రౌతులపూడి మండలం, కాకినాడ జిల్లా

గ్రామపంచాయతీ కార్యాలయము, శృంగవరం

టెండరు ప్రకటన

రి.క. నెం.1/2024 — తేది.02-4-2024

కాకినాడ జిల్లా, రౌతులపూడి మండలం పరిధిలోని శృంగవరం గ్రామపంచాయతీ కార్యాలయంలో 2024-25 సం॥ (అనగా ఒక సం॥ కాలం వరకు ది. 01-04-2024 నుండి ది. 31-03-2025 వరకు) పారిశుద్ధ్య నిర్వహణ, రక్షిత మంచినీటి సరఫరా, వీధి దీపముల నిర్వహణకు అవసరమైన ఈ క్రింది సేవలు కాంట్రాక్ట్ లేబర్ పద్ధతిపై అందించుటకు ఆసక్తి గల వారి నుండి టెండర్లు కోరబడుచున్నవి.

వ.నెం.	పని మరియు వస్తువు వివరం	టెండరు ధరావత్తు రూ.లలో
1	పారిశుద్ధ్యపు సేవలు కొరకు నలుగురు (4)	100-00
2	వీధి దీపముల విడిభాగములు సరఫరా కొరకు	200-00
3	పారిశుద్ధ్య సామాగ్రి (బ్లీచింగ్, ముగ్గు, ఫినాయిల్ సప్లయి చేయుటకు)	200-00
4	స్టేషనరీ బుక్స్, ఫారాలు సరఫరా, ప్లమింగ్ సామాన్లు సరఫరా	200-00
5	బోర్‌వెల్ ఆపరేటర్-1	200-00
6	వీధి దీపములు రిపేరు చేయుటకు-1	200-00

పై సేవలందించుటకు ఆసక్తి గలవారు డిపాజిట్ రూ. 100 చెల్లించి తమకు కావాల్సిన నెలవారి వేతనం కోట్ చేసి టెండర్లు గ్రామపంచాయతీ కార్యాలయలో ది. 03-4-2024 తేదీన ఉదయం 11 గంటల లోపు దాఖలు చేయవలెను. అదేరోజు మధ్యాహ్నం 2 గంటలకు తెరవబడును. తక్కువ రేటు కోడ్ చేసిన టెండర్లను గ్రామపంచాయతీ ఆమోదమునకు లోబడి ఖాయపరచబడును. గ్రామపంచాయతీ వారి నియమ నిబంధనలకు లోబడి పనిచేయవలెను. మరియు గ్రామపంచాయతీ నిధుల లభ్యతను బట్టి ప్రతి నెల వేతనములు చెల్లించబడును. పని షరతులు గ్రామపంచాయతీలో అడిగి తెలుసుకొనవలెను. టెండరు ప్రకటనలలో తెలిపిన సేవల సంఖ్య గాని, నియమ నిబంధనలు గాని, మార్పు చేయుటకు గ్రామపంచాయతీకి పూర్తి అధికారం కలదు.

సం/- **పులుగు ఏసుబాబు**, సర్పంచ్, శృంగవరం గ్రామపంచాయతి, రౌతులపూడి మండలం, కాకినాడ జిల్లా
సం/- **మల్లేశ్వరరావు**, పంచాయతి కార్యదర్శి, శృంగవరం గ్రామపంచాయతి, రౌతులపూడి మండలం, కాకినాడ జిల్లా

గ్రామపంచాయతీ కార్యాలయము, గుమ్మరేగుల

టెండరు ప్రకటన

రి.క. నెం.1/2024 — తేది.02-4-2024

కాకినాడ జిల్లా, రౌతులపూడి మండలం పరిధిలోని గుమ్మరేగుల గ్రామపంచాయతీ కార్యాలయంలో 2024-25 సం॥ (అనగా ఒక సం॥ కాలం వరకు ది. 01-04-2024 నుండి ది. 31-03-2025 వరకు) పారిశుద్ధ్య నిర్వహణ, రక్షిత మంచినీటి సరఫరా, వీధి దీపముల నిర్వహణకు అవసరమైన ఈ క్రింది సేవలు కాంట్రాక్ట్ లేబర్ పద్ధతిపై అందించుటకు ఆసక్తి గల వారి నుండి టెండర్లు కోరబడుచున్నవి.

వ.నెం.	పని మరియు వస్తువు వివరం	టెండరు ధరావత్తు రూ.లలో
1	పారిశుద్ధ్యపు సేవలు కొరకు నలుగురు (4)	100-00
2	వీధి దీపముల విడిభాగములు సరఫరా కొరకు	200-00
3	పారిశుద్ధ్య సామాగ్రి (బ్లీచింగ్, ముగ్గు, ఫినాయిల్ సప్లయి చేయుటకు)	200-00
4	స్టేషనరీ బుక్స్, ఫారాలు సరఫరా, ప్లమింగ్ సామాన్లు సరఫరా	200-00
5	బోర్‌వెల్ ఆపరేటర్-1	200-00
6	వీధి దీపములు రిపేరు చేయుటకు-1	200-00

పై సేవలందించుటకు ఆసక్తి గలవారు డిపాజిట్ రూ. 100 చెల్లించి తమకు కావాల్సిన నెలవారి వేతనం కోట్ చేసి టెండర్లు గ్రామపంచాయతీ కార్యాలయలో ది. 03-4-2024 తేదీన ఉదయం 11 గంటల లోపు దాఖలు చేయవలెను. అదేరోజు మధ్యాహ్నం 2 గంటలకు తెరవబడును. తక్కువ రేటు కోడ్ చేసిన టెండర్లను గ్రామపంచాయతీ ఆమోదమునకు లోబడి ఖాయపరచబడును. గ్రామపంచాయతీ వారి నియమ నిబంధనలకు లోబడి పనిచేయవలెను. మరియు గ్రామపంచాయతీ నిధుల లభ్యతను బట్టి ప్రతి నెల వేతనములు చెల్లించబడును. పని షరతులు గ్రామపంచాయతీలో అడిగి తెలుసుకొనవలెను. టెండరు ప్రకటనలలో తెలిపిన సేవల సంఖ్య గాని, నియమ నిబంధనలు గాని, మార్పు చేయుటకు గ్రామపంచాయతీకి పూర్తి అధికారం కలదు.

సం/- **రావర్తి రామకృష్ణ**, సర్పంచ్, గుమ్మరేగుల గ్రామపంచాయతి, రౌతులపూడి మండలం, కాకినాడ జిల్లా
సం/- **జి.సుధాకర్**, పంచాయతి కార్యదర్శి, గుమ్మరేగుల గ్రామపంచాయతి, రౌతులపూడి మండలం, కాకినాడ జిల్లా

కోడ్ ఉల్లంఘన వాలంటీర్ తొలగింపు

ప్రజాశక్తి-నల్లజర్ల

మండలంలోని కవులూరు గ్రామ సచివాలయం, క్లస్టర్-1 వాలంటీర్ జాలాది శ్రీనివాసరావు ఎన్నికల కోడ్ ఉల్లంఘించడంతో ఆయనను తొలగించినట్లు ఎంపిడిఒ పిఎస్.నరేష్ కుమార్ తెలిపారు. శ్రీనివాసరావు తన వాలంటీర్ క్లస్టర్ గ్రూపులో రాజకీయపరమైన పోస్టు పెట్టినందున వాలంటీర్ గా తొలగిస్తూ సోమవారం ఉత్తర్వులు జారీ చేసినట్టు తెలిపారు.

నోటీసు

మహారాజశ్రీ పిఠాపురం అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
E.P. 22/2023 in O.S. 127/2021

Between:
మత్సా రమామణి ...డిక్రీహోల్డర్
మరియు
రెడ్డిపల్లి వీర్రాజు ...జడ్జిమెంట్‌డెటార్
టు : జడ్జిమెంట్‌డెటార్
రెడ్డిపల్లి వీర్రాజు, S/o. (లేటు) రాధాకృష్ణ, హిందూ, వయస్సు 36 సం॥లు, వ్యాపారం, డో.నెం. 2-162, హైస్కూల్ రోడ్, ఎండపల్లి గ్రామం, యు. కొత్తపల్లి మండలం, పిఠాపురం జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టు పరిధి

DHrకు మీ నుండి రావలసిన డిక్రీ పరిహారం నిమిత్తం దాఖలు చేసుకున్న పై నెంబరు గల E.P.లో మీకు శ్రీ కోర్టువారు ఎన్నిపర్యాయములు నోటీసులు పంపించినప్పటికీ మీరు ఉద్దేశ్యపూర్వకంగా సదరు నోటీసులు తీసుకోకుండా కాలయాపన చేయునందున శ్రీ కోర్టువారి ఆదేశం ప్రకారం మీకు తెలియజేయునది ఏమనగా పై నెంబరు గల E.P. **ది. 30-04-2024న** వాయిదా అయి ఉన్నది. కావున **ఆరోజు ఉదయం గం. 10-30 ని॥లకు** పై కోర్టువారి ఎదుట మీరు స్వయంగా గానీ, ప్లీడరు గారి ద్వారా గానీ హాజరు అయి పై పిటీషన్‌లో మీ ఆక్షేపణలు తెలియజేయవలెను. లేని యెడల పై పిటీషన్ మీకు పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.

|| ఇది శ్రీ కోర్టువారి ఆర్డరు ప్రకారం జారీ చేయబడిన నోటీసు ||

పి.వి.ఎస్.ఆర్. మూర్తి, అడ్వకేట్
పిఠాపురం. ది.01-4-2024 — డో.నెం. 4-2-133, కుచివారి వీధి, పిఠాపురం. సెల్: 9848006149

నోటీసు

మహారాజశ్రీ పిఠాపురం అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
E.P. 21/2023 in O.S. 151/2021

Between:
మత్సా అచ్యుతం ...డిక్రీహోల్డర్
మరియు
రెడ్డిపల్లి వీర్రాజు ...జడ్జిమెంట్‌డెటార్
టు : జడ్జిమెంట్‌డెటార్
రెడ్డిపల్లి వీర్రాజు, S/o. (లేటు) రాధాకృష్ణ, హిందూ, వయస్సు 36 సం॥లు, వ్యాపారం, డో.నెం. 2-162, హైస్కూల్ రోడ్, ఎండపల్లి గ్రామం, యు. కొత్తపల్లి మండలం, పిఠాపురం జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టు పరిధి

DHrకు మీ నుండి రావలసిన డిక్రీ పరిహారం నిమిత్తం దాఖలు చేసుకున్న పై నెంబరు గల E.P.లో మీకు శ్రీ కోర్టువారు ఎన్నిపర్యాయములు నోటీసులు పంపించినప్పటికీ మీరు ఉద్దేశ్యపూర్వకంగా సదరు నోటీసులు తీసుకోకుండా కాలయాపన చేయునందున శ్రీ కోర్టువారి ఆదేశం ప్రకారం మీకు తెలియజేయునది ఏమనగా పై నెంబరు గల E.P. **ది. 30-04-2024న** వాయిదా అయి ఉన్నది. కావున **ఆరోజు ఉదయం గం. 10-30 ని॥లకు** పై కోర్టువారి ఎదుట మీరు స్వయంగా గానీ, ప్లీడరు గారి ద్వారా గానీ హాజరు అయి పై పిటీషన్‌లో మీ ఆక్షేపణలు తెలియజేయవలెను. లేని యెడల పై పిటీషన్ మీకు పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.

|| ఇది శ్రీ కోర్టువారి ఆర్డరు ప్రకారం జారీ చేయబడిన నోటీసు ||

పి.వి.ఎస్.ఆర్. మూర్తి, అడ్వకేట్
పిఠాపురం. ది.01-4-2024 — డో.నెం. 4-2-133, కుచివారి వీధి, పిఠాపురం. సెల్: 9848006149

నోటీసు

మహారాజశ్రీ పిఠాపురం అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
O.S. No. 50/2023

Between:
నధ్యాల సూర్య కుమారి ...Plaintiff / వాది
మరియు
కానూరి శంకరరావు...Defendant / ప్రతివాది
టు : ప్రతివాది / డిఫెండెంట్ :
కానూరి శంకరరావు, S/o. అప్పారావు, C/o. వందన నరశింహమూర్తి, డో.నెం. 1-19-69, అంబేద్కర్ నగర్, వెంకట సూర్య సినిమా హాల్ దగ్గర, ప్రైవేట్ ఉద్యోగి, ఏలేశ్వరం, ఏలేశ్వరం మండలం, కాకినాడ జిల్లా, ప్రత్తిపాడు జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టు పరిధి.

పై దావా వాది గారికి మీ వద్ద నుండి రావలసిన బాకీ నిమిత్తం దాఖలు చేసుకున్న దావాలో మీకు శ్రీ కోర్టువారు మీకు ఎన్నిపర్యాయములు నోటీసులు పంపించినప్పటికీ మీరు ఉద్దేశ్యపూర్వకంగా సదరు నోటీసులు తీసుకోకుండా కాలయాపన చేయునందున శ్రీ కోర్టువారి ఆదేశం ప్రకారం మీకు తెలియజేయునది ఏమనగా పై నెంబరు గల దావా **ది. 30-04-2024న** వాయిదా అయి ఉన్నది. కావున **ఆరోజు ఉదయం గం. 10-30 ని॥లకు** పై కోర్టువారి ఎదుట మీరు స్వయంగా గానీ, ప్లీడరు గారి ద్వారా గానీ హాజరు అయి పై దావాలో మీ ఆక్షేపణలు తెలియజేయవలెను. లేని యెడల పై దావా మీకు పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.

|| ఇది శ్రీ కోర్టువారి ఆర్డరు ప్రకారం జారీ చేయబడిన నోటీసు ||

పి.వి.ఎస్.ఆర్. మూర్తి, అడ్వకేట్
పిఠాపురం. ది.01-4-2024 — డో.నెం. 4-2-133, కుచివారి వీధి, పిఠాపురం. సెల్: 9848006149

మహారాజశ్రీ 3వ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
O.P. No. 760/2021

Between:
Gurram Sai Chandra Sree, D/o. Gurram Rama Krishna, Hindu, aged 15 years, Student, D/o. Alapati Gopi Rajani, resident of Door No. 2-121, Rapaka, Hamlet Village of Raghudevapuram, Seetanagaram Mandal, East Godavari District.
(The plaintiff being minor represented by her mother & natural guardian Alapati Gopi Rajani)
...Plaintiff
AND
Gurram Rama Krishna and Others
...Defendants
D-1: Gurram Rama Krishna, Son of Satyanarayana, Hindu, aged 50 years, Property, resident of Rapaka, Hamlet Village of Raghudevapuram, Seethanagaram Mandal, E.G.Dist.,
...1st Defendant

పై నెంబరు దావాలో 1వ ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 29-4-2024 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేని యెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

రాజమండ్రి 03-4-2024 — **పి.నందకిషోర్**, అడ్వకేట్, రాజమండ్రి